“నువ్వు నన్ను అనుకున్న టైమ్‌కి ముస్సోరీ చేర్చలేదు కాబట్టి నీ కిరాయి నాలుగు వందల రూపాయలు నేనివ్వడం లేదు. ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో పో.”

రోడ్డు మీదకొచ్చి అడ్డంగా నిల్చుంది అమె.

“ఈ టాక్సీని కాదంటే మరో టాక్సీ దొరకదు. దొరకనివ్వను మీరిక్కడ నుంచి కదల్లేరు” పొగరుగా అన్నాడు డ్రైవర్.

“డోంట్ టాక్ రబ్బిష్” అరిచింది ఆమె.

“చూడండి మేడమ్! రోడ్డుమీద గొడవెందుకు. వాళ్ళడిగిందేదో ఇచ్చెయ్యండి.....” చుట్టూ, విచిత్రం చూస్తున్న జనంలోంచి ఓ నడివయసాయన వుచిత సలహా యిచ్చాడు.

“ఎందుకివ్వాలి! నేను ఢిల్లీలో బయలుదేరేటప్పుడు చెప్పాను ఒక గంట లేట్ వల్ల, వన్‌లాక్ రూపీస్ నేను నష్టపోయాను నేను కల్సుకోవాల్సిన వ్యక్తిని కల్సుకోలేకపోయాను......దేనివల్ల ఈ డ్రైవర్ చేసిన నిర్వాకం వల్ల అవసరమైతే ఇక్కడ్నించి నడిచివెళ్తాను కానీ ఈ డ్రైవర్‌కి ఒక్క పైసా యిచ్చేది లేదు” ఖరాఖండిగా చెప్పేసి నిల్చుంది అమె.

చుట్టు మూగిన జనం రెండింతలు, మూడింతలు కాసాగారు.

సరిగ్గా-

అదే సమయంలో భట్టాఫాల్స్ నుంచి వస్తున్న బ్లూ కలర్ మారుతీ కారు ఆ వంతెన దగ్గరకొచ్చింది.

అక్కడ మూగిన జనాన్ని, ఆ జనం మధ్యన నిల్చున్న నిశాంతను ఆశ్చర్యంగా చూశాడు సిద్ధార్థ.

సిద్ధార్థ వెనక సిద్ధార్థకు తెలియకుండా వెంబడిస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ ఎందుకు జామ్ అయిందో అర్థం కాలేదు.

రోడ్డు ప్రక్కన ఆగిపోయిన మారుతీ కారుని వెంటనే గుర్తు పట్టింది నిశాంత.

సిద్ధార్థ ముఖం అస్పష్టంగా కనిపిస్తోంది.

ఇద్దరి మధ్యా ఇరవై అడుగుల దూరం వుంది.

సూట్‌కేసుని అందుకుని ఆ కారు వైపు అడుగు వేస్తున్న ఆమెను విచిత్రంగా చూస్తూ ముందుకడుగు వేశాడు డ్రైవర్.

“నా కిరాయి యిచ్చి వెళ్ళండి”

“ముస్సోరీ పోలీస్ స్టేషన్‌కు రా......ఇస్తాను” వాడి వైపు చూడకుండా అనేసి ముందుకడుగేసింది ఆమె.

తెల్సుకున్నాడు అతను.

"నాలుగు వందల రూపాయలకోసం ఇంత గొడవ జరుగుతుందా?" ఆశ్చర్యంగా వుంది సిద్ధార్థకు

"ఇరవై అయిదు పైసలకోసం ఈ దేశంలో హత్యలు జరుగుతాయి బాబూ."

రఘు వీర్ మాటల్ని వినిపించుకోలేదు సిద్ధార్థ

కళ్ళప్పగించి నిశాంత వైపు చూస్తున్నాడతను.

పదేళ్ళక్రితం ప్యారిసలో ఒక నాటకాని కెళ్ళాడు సిద్ధార్థ అక్కడ నాటకం కంటే అతన్నెక్కు ఆకర్షించినవి.

పాలరాతి శిల్పాలు.......

ఆ శిల్పాల్లో ఒక శిల్పం తన కళ్ళెదురుగా వచ్చి నిల్చున్నట్టుగా వుందతనికి.

తన వైపే వస్తున్న ఆమె వైపు, ఆమెలోని ఆ గ్రేస్ వైపు, నల్లటి మంచులా ఎగురుతున్న జుత్తు వైపు, అంతంత కళ్ళు, పెదాలు........ఆ కదలికలు......ఆ నడక......

"కెన్ యూ హెల్ప్ మీ.....నేను ముస్సోరీ వెళ్ళాలి."

ఆమె తన దగ్గరకే వచ్చి తననే అడుగుతోందని గుర్తించలేనిదశలో వున్నాడు సిద్ధార్థ.

ఒక అపురూప, అద్భుత, సౌందర్యరాశిని చూడడం అతని జీవితం అదే మొదటిసారి.

తన కళ్ళల్లోకి సూటిగా చూస్తున్న ఆమె కళ్ళల్లోకి చూడలేక, రఘువీర్ వైపు చూశాడు సిద్ధార్థ అదే సమయంలో-

"ఎక్కడికెళ్తావ్ డబ్బులిచ్చి కదులు" పరుగు పరుగున వచ్చి జబ్బుపట్టున్నాడు డ్రైవర్.

సర్రునమని ఆడతాచులా తల తిప్పించి. ఆమె చూపుకి భయపడి డ్రైవర్ చేతిని వెనక్కి తీసుకున్నాడు.

హేండ్ బ్యాగ్‌ని ఓపెన్ చేసి నాలుగు వందల రూపాయల్ని తీసి విసురుగా డ్రైవర్ చేతిలో పెట్టింది.

వాడు చుట్టూ వున్న జనం వైపు గర్వంగా చూస్తూ ఆ డబ్బును జేబులో పెట్టుకుని, ఓరకంట ఆమె వైపు చూసి వెనకడుగు వేశాడు.

"ఏయ్ మిస్టర్! వన్ మినిట్......." తల తిప్పి ముందుకొచ్చాడు డ్రైవర్.

తనూ ముందుకి కదిలింది నిశాంత ఆమె కుడి చేయి విసురుగా పైకి లేచింది.

ఏం జరుగుతుందో వూహించని పరిస్థితిలోనే ఆమె కుడి చెయ్యి డ్రైవర్ చెంపను 'ఛెళ్' మని కొరడాలా తాకింది.

"నీ కిచ్చిన డబ్బు నీ కష్టానికి ఫలితం. ఈ చెంప దెబ్బనీ అమర్యాదకు ఫలితం ఆడవాళ్ళ పట్ల అమర్యాదగా ఎప్పుడూ ప్రవర్తించకు."

చుట్టూ మూగిన వందలాది జనం నోళ్ళు టప్‌మని మూతబడ్డాయి. పిన్‌సైలెన్స్.

"నీ పొగరు ఎలా అణచాలో నాకు తెలుసు" ఉగ్రంగా ముందు కొచ్చాడు టాక్సీ డ్రైవర్. అతని వెనక మిగత డ్రైవర్లు.

ముందుకు రాబోయిన వాళ్ళు కొండచిలువను చూసి తడబడినట్లుగా ఒక్కసారిగా ఆగిపోయాడు.

"కమాన్! ఒక్కడుగు ముందుకు వేశారంటే మీ భార్యాలకు మీరు దక్కరు" ఎప్పుడు తీసిందో హేండ్‌బ్యాగ్‌లోంచి పిస్టల్‌ని తీసి పట్టుకుంది నిశాంత.

ఏదో ప్రళయం వచ్చినట్లుగా జనం వెనక్కి పరుగులు తీయడం ప్రారంభించారు.

కారు డోర్ తెరచుకుని బయటికి రాబోయిన సిద్ధార్థను వారించాడు రఘువీర్.

"ఆ అమ్మాయికి లిఫ్ట్......." సిద్ధార్థకుప్రమేయం లేకుండానే కారు స్టార్టయిపోయింది.

తలతిప్పి నిశాంత వైపే చూస్తున్నాడు సిద్ధార్థ.

టాక్సీలు కదలడంతో జనం కదిలారు. ఎంతో ప్రగల్బాలు పలికిన డ్రైవర్ మారు మాట్లాడకుండా వెనక్కి వెళ్ళిపోవడంతో తనలో తనే నవ్వుకుంది ఆమె.

సరిగ్గా మూడు నిమిషాలు గడిచాయి.

ముస్సోరీ నుంచి వస్తున్న ఓ మారుతీవ్యాన్ సర్రున వచ్చి ఆమెకు కొంచెం దూరంలో ఆగింది.

ఆ వ్యాన్‌లోంచి నలభైఏళ్ళ వ్యక్తి దిగాడు. ఆతని పేరు స్వరూప్. వినయంగా విష్‌చేసి, తన ఐడెంటిటీ కార్డుని చూపించాడతను.

మారు మాట్లాడకుండా వ్యాన్ ఎక్కంది నిశాంత. వ్యాన్ ముస్సోరీ వైపు పరుగుతీసింది.

మరో రెండు గంటల తర్వాత-

యంగ్ ప్యాలెస్‌లో, తన బెడ్‌రూమ్‌లో పచార్లు చేస్తున్నాడు సిద్ధార్థ.

అతని ఆలోచనల్లో మెదులుతున్న వ్యక్తి నిశాంత.

ఎవరా అమ్మాయి? ఆ అమ్మాయి పేరు?

అతని మనసులో కదలాడుతున్న చిన్న అలజడి.......

మళ్ళీ ఆ అమ్మాయి తనకు కన్పిస్తుందా? ఒంటరి అమ్మాయి అంత ధైర్యంగా ఆ సందర్భాన్ని ఎలా ఎదుర్కోగలిగిందా......!

అతి సాధారణంగా కనిపించిన ఆ యువతి అంతమంది మగాళ్ళని కనుచూపుల్లో ఎలా శాసించగలిగింది........?

మెరుపువేగంతో వ్యాలీటీ బ్యాగ్‌లోంచి రివాల్వర్ ఎలా తీయగలిగింది.......?!

చేయాలేమో..........?

అంత స్థయిర్యాన్ని, ధైర్యాన్ని ప్రదర్శించిన ఆ అమ్మాయికి ఏ ట్రైనింగ్ వుంది ఏ శిక్షణలో ఆమె రాటు దేలింది? అదేమీ లేదు మరి?

ఎందుకో సిద్ధార్థకు తెలీయకుండా నిశాంత అతని ఆలోచనల్లో చోటు చేసుకుంది.

సరీగ్గా దాన్నే ఆశించి, అంత గొడవ చేసింది నిశాంత. అతని దృష్టిలో పడాలనే అంత హంగమా కావాలని క్రియేట్ చేసింది.

* * * * *

ముస్సోరీలోని హోటల్ రోనోక్, స్పెషల్ సూట్లో సోఫామీద కూర్చుంది నిశాంత.

ఎదురుగా నుంచున్నాడు స్వరూప్.

"వారం రోజులపాటు మీరీ స్పెషల్ సూట్లో వుంటారు మేడమ్! తర్వాత కుర్లీ ఏరియాలో, సెపరెట్ బంగళాను ఏర్పాటు చేస్తున్నాం కద్దుఖల్‌లో బాస్ ఆర్డర్స్ మేరకు, ఒక రెస్టారెంటును కొనడం జరిగింది ఆ రెస్టారెంటు పేరు......నిశాంత రెస్టారెంటు."

"నిశాంత రెస్టారెంటా.......?" ఆశ్చర్యంతో కనుబొమలెగరేసింది నిశాంత.

"ఈ పథకంలో ఎప్పుడు, ఎక్కడ, ఏం చేయాలో నేను చెప్పను నీకేం చెయ్యాలో, నీకు తెలియకుండానే అన్నీ జరిగిపోతాయి. నువ్వేం చెయ్యాలో నిర్ణయించుకోవాల్సింది నువ్వే" దేశ్‌ముఖ్ మాటలు గుర్తుకొచ్చాయి ఆమెకు.

దేశ్‌ముఖ్ పర్‌ఫెక్టు ప్లానింగ్‌ని మనసులోనే మెచ్చుకుంది నిశాంత.

"సాయంత్రం సరిగ్గా నాలుగు గంటలకు మీ కోసం వ్యాన్ వస్తుంది మేడమ్ " మర మనిషిలా చెప్పేసి, వెనక్కి తిరిగాడు స్వరూప్.

"మిస్టర్ స్వరూప్! ముస్సోరీలో యంగ్ ప్యాలెస్ మీకు తెలుసా?"

"సారీ మేడమ్! తెలీదు" ముందుకు అడుగేసినవాడల్లా ఒక్కసారి వెనక్కి తలతిప్పి, ఆమె ముఖంలోకి చూస్తూ చెప్పాడు స్వరూప్.

"మీరు రెస్టారెంటులో పని చేస్తుంటారా?" మళ్ళీ అడిగింది నిశాంత.

"నాకొచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం, మిమ్మల్ని ముస్సోరీలో రిసీవ్ చేసుకోవడం మీకు వసతి సౌకర్యం చూడడం, రెస్టారెంటును మీ కప్పగించడం అదే నా రెస్పాన్స్‌బిలిటీ........"

"తర్వాత మీరెక్కడుంటారు?"

"సరీ మేడమ్! చెప్పకూడదు" టక్కున చెప్పేసి ఆ రూమ్‌లోంచి బయటకెళ్ళిపోయాడు స్వరూప్.

దేశ్‌ముఖ్ సిస్టమెటిక్ ప్లానింగ్‌కి, స్వరూప్ ఒక ఎగ్జాంపుల్ మాత్రమే. స్వరూప్‌గా తనను తాను పరిచయం చేసుకున్న ఆ వ్యక్తి అసలు పేరు స్వరూప్ కాదు.

ఆ విషయంలో నిశాంతకు తెలీదు.

సరిగ్గా మధ్యాహ్నం నాలుగు గంటలు.

హోటల్ సూట్లోంచి బయటకొచ్చి మారుతీ వ్యాన్ ఎక్కింది నిశాంత.

కుల్రీబజార్ దగ్గర బయలుదేరిన వ్యాను, తేహ్రీ బస్టాండ్ దగ్గర మలుపు తిరిగి సువాఖోలీ ఏరియాలో వెళుతోంది.

కొత్త ప్రాంతం, కొత్త పరిసరాలు, కొత్త మనుషులు. తన పరిస్థితి తనకే విచిత్రంగా వుంది నిశాంతకు.

ఆకస్మాత్తుగా సిద్ధార్థ జ్ఞాపకానికొచ్చాడు.

అతని ముఖం  కదలాడింది.

జైలులాంటి ప్రదేశంలో, పెంచబడుతున్న అతను, అమాయకంగా, బఫూన్‌లా వుంటాడనుకుంది.  అందుకు విరుద్ధంగా వున్నాడతను.

ముఖంలో చురుకుదనం, కళ్ళల్లో వాడిదనం, పెదిమల మెరుపుదనం, నల్లటి మీసకట్టు, విశాలమైన నుదురు.

వాంటెడ్‌గానే తను లిఫ్ట్ అడిగింది. అతని మనస్తత్వాన్ని తెలుసుకోడానికి.

నిశాంత వేసిన మొదటి ఎత్తుగడ అది.

అతని కళ్ళు, తనని చూడగానే మెరిశాయి.  అంటే, అతనిని తను ఆకర్షించిందా?

టాక్సీ డ్రైవర్‌తో, ఆ జంక్షన్‌లో అంత  తగువు పడినట్టుగా, డ్రామాను క్రియేట్ చేసింది. అతన్ని అక్కడ అయిదు నిమిషాలసేపు అపడానికే.......

పూర్ టాక్సీ డ్రైవర్ అదంతా నిజమేననుకున్నాడు. తనలో తనునవ్వుకుంది నిశాంత.

అతను, తనకి కారులో లిఫ్టు యిచ్చి వుంటే, ఈపాటికి అతను తన రూమ్‌లో వుండేవాడు చాలా కాన్ఫిడెంట్‌గా అనుకుంది.

చేతివాచీవైపు చూసుకుంది నిశాంత.

సరిగ్గా నాలుగు పదిహేను నిమిషాలైంది.

మారుతీ వ్యాన్, ఖద్దుకల్ ఏరియాలో, మెయిన్‌రోడ్ మీరు పరుగెడుతోంది.

* * * * * * * * *

సరిగ్గా అదే సమయంలో-

ఢిల్లీ రైల్వేస్టేషన్ సమీపంలో నున్న ఓ ఎస్.టి.డి బూత్ దగ్గర టాక్సీ ఆగింది.

ఆ టాక్సీ నిశాంతను, ముస్సోరీలో డ్రాప్ చేసిన వచ్చిన టాక్సీ ఆ టాక్సీలోంచి దిగాడు డ్రైవర్.

ఎస్.టి.డి. బూత్‌లోకి ప్రవేశించి, టెలిఫోన్ రిసీవర్ అందుకుని, బొంబాయికి ఫోన్ చేశాడు.

రెండు క్షణాల్లో దేశ్‌ముఖ్ లైన్లో కొచ్చాడు.

"గుడ్ ఈవెనింగ్ సర్........" అని జరిగిందంతా చెప్పాడు డ్రైవర్ రమేష్.

* * * * * * * * * *

అప్పటికి అరగంట గడిచింది.

తారు రోడ్‌మీంచి మారుతీ వ్యాన్ మట్టిరోడ్డు మీద కొచ్చింది.

ముస్సోరీకి నలభై అయిదు కిలోమీటర్ల దూరంలో, వెయ్యి అడుగుల ఎత్తులో వున్న కొండమీద వుంది శూర్‌కండాదేవి దేవాలయం. ఆ ప్రాంతాన్ని ఖద్దుకల్ ప్రాంతం అంటారు ఆ దేవాలయానికి వెళ్ళాలంటే మూడు కిలోమీటర్లు నడిచివెళ్ళాలి ముస్సోరీలో అతి ఎత్తయిన ఆకొండమీద దేవాలయ ప్రాంగణంలో నుంచుంటే, రెండువందలమైళ్ళ పొడవున్న హిమాలయాల సౌందర్యం అద్భుతంగా కన్పిస్తుంది.

ఎండలోనూ, వెన్నెల్లోనూ, వెండి వడ్డాణంలా మెరిసే హిమాలయాన్ని చూడడానికి, ప్రత్యేకంగా ఆ కొండెక్కుతారు. అదే కాకుండా అక్కడ శివుని విగ్రహం పూర్తిగా వుండదు. శివుని శిరస్సుని మాత్రమే భక్తులు పూజించడం అక్కడి విశేషం. అక్కడికెళ్ళి జరిపించి, రెస్టారెంటు కొచ్చింది.

గన్‌హిల్ ప్రదేశంలో వుంది నిశంత రెస్టారెంట్.

వ్యాన్‌లోంచిదిగిన నిశాంత, ఆ రెస్టారెంటుకున్న బోర్డ్ వైపు చూస్తూ, క్షణకాలం నోట మాట రాకుండా నిల్చుండిబోయింది.

వ్యాన్ రెస్టారెంటు ముందు ఆగడంతోనే లోన్నుంచి పరుగు పరుగున ఒక వ్యక్తి నమస్కరించి, తనను తాను మేనేజర్‌గా పరిచయం చేసుకుని, నిశాంతను గౌరవంగా లోనికి తీసికెళ్ళాడు.

డైమెండ్ ఆకారంలో వున్న గ్లాస్ హౌస్ అది గ్లాస్ ఫర్నించర్, లైట్ బ్లూ కలర్ యూనిఫాంలో తిరుగుతున్న సిబ్బంది.

సెంట్రల్ హీటింగ్ సిస్టమ్ ఆ రెస్టారెంటు స్పెషాలిటీ.

లోనికి అడుగుపెట్టిన నిశాంతకు మొట్టమొదట కనిపించిన దృశ్యం.

కౌంటర్ వెనక భాగంలో లైఫ్‌సైజ్ తన ఫోటో!

ఆ ఫోటోని చూడగానే ఒక్కక్షణం నిశాంత కనుకొలకుల్లో తడి కదలాడింది.

ఆ తడి మాటున సన్నగా కదలాడిన రూపం దేశ్‌ముఖ్!

అణువణువునా, మానవత్వపు వెలుగుతో ప్రకాశించే దేశ్‌ముఖ్‌లో అంతులేని పగ, ప్రతీకారం!!

"దేశ్‌ముఖ్ సాబ్! మీ కోసం నేనేమైనా చేస్తాను. నా ప్రాణం పోయిన సరే" దృఢంగా నిశ్చయించుకుని కదిలింది నిశంత.

ఒక వ్యక్తి నువ్వు సేవకుడిలా మార్చాలనుకుంటే ముందు నువ్వు ఆ వ్యక్తిని స్నేహితుడిలా చూడు అతని సంతోషాన్ని, విశాదాన్నీ పంచుకో! అతని శక్తిని, బలహీనతల్ని

ఆయనకి తెలిసిన సత్యం ఇది.  డబ్బొక్కటే తెలివితేటల్ని కొనే ఆయుధం కాదు సెంటిమెంట్‌ని కూడా వుపయోగించాలి.  నిన్ను నేను  ఇంతగా నమ్ముతున్నాను అన్న విషయం స్పష్టంగా తెల్సిననాడే అవతల వ్య క్తి నీకు పూర్తిగా వుపయోగపడతాడు. అదే ఆయన సిద్ధాంతం.